క్లుప్తంగా

పేదలకు అండగా ప్రభుత్వం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: పేదలకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో 15 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. మొత్కులగూడెం శ్మశానవాటిక, తెగిపోయిన రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, సీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



బుక్స్ పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, సర్పంచ్

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ కుమార్, హెచ్‌ఎం శ్రీనివాస్, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెల కాపర్లకు కవర్లు



ఖాసీంపేటలో కవర్లు అందిస్తున్న జగన్‌రెడ్డి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట, మైలారం గ్రామాల్లో గొర్రెల కాపర్లకు ఎమ్‌ఎస్‌ఆర్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కవర్లు అందజేశారు. వర్షం నుంచి రక్షణకు కవర్లు ఉపయోగపడతాయని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడుశంకర్, యాదవ సంఘం అధ్యక్షుడు నాగరాజు, శ్రీనివాస్, సుమిత్‌రెడ్డి, గడ్డం రమణారెడ్డి, బామండ్ల రాజు, లక్ష్మణ్, యాదవ సంఘం సభ్యులు రాములు, మల్లయ్య, నర్సయ్య, కొమురయ్య, దేవయ్య పాల్గొన్నారు.

వెలిచాలలో మొహర్రం



పూజలు చేస్తున్న సర్పంచ్

రామడుగు: మండలంలోని వెలిచాలలో సోమవారం మొహర్రం వేడుకల్లో భాగంగా సర్పంచ్ వీర్ల సరోజనప్రభాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు సంజీవరావు, ముస్లిం కులపెద్దలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

బావి తవ్వకానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న రేణుక

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామంలో నీటి సరఫరాకు బావి తవ్వకానికి సోమవారం సర్పంచ్ దుడ్డు రేణుక భూమిపూజ చేశారు. ప్రస్తుతం ఉన్న బావి లోయర్ మానేరు డ్యామ్‌లో మునిగిపోతుండటంతో నీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. 24 గంటల నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు గ్రామ పాలకవర్గం సభ్యులతో కలిసి తవ్వకం ప్రారంభించామని, బావి కోసం స్థలం ఇచ్చిన కళ్లెం గంగారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరిష్మాజానీ, వార్డు సభ్యులు వేణు, జగన్‌రెడ్డి, కుమారస్వామి, రజిత, కోఆప్షన్ సభ్యుడు మల్లేశం, మాజీ సర్పంచ్ సత్తయ్య, గ్రామస్తులు, జీపీ సిబ్బంది పర్శరాం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తెరపైకి చల్లూరు మండలం

- జిల్లాల పునర్విభజనలోనే ప్రతిపాదనలు
- ఉపఎన్నిక సమయంలోనూ మంత్రుల హామీలు
- అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో మళ్లీ ఊపందుకున్న డిమాండ్



← వీణవంక, చల్లూరు మ్యాప్

గ్రామ సమాచారం

జనాభా 7,560
ఓటర్లు 4,250
కుటుంబాలు 1,320
విస్తీర్ణం ఆరువేల ఎకరాలు

చల్లూరు మండల కేంద్రంగా ఏర్పడితే విలీనమయ్యే గ్రామాలు

మామిడాలపల్లి, ఇప్పలపల్లి, ఎల్బాక, గంగారం, బొంతుపల్లి, ఘన్ముక్కుల, కిష్టంపేట, దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, నర్సింహులపల్లి, చల్లూరు, మల్లన్నపల్లి, మానకొండూరులోని పచ్చునూరు.

వీణవంక: జిల్లాల పునర్విభజనలోనే వీణవంక మండలంలోని చల్లూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు వచ్చాయి. అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందించారు. ఇక మండలంగా ఏర్పడుతుందని అందరూ భావించారు. కానీ ప్రతిపాదన, నివేదికల వరకే పరిమితంకావడంతో ఆయా గ్రామాల ప్రజలు నిరాశ చెందారు. విస్తీర్ణం పరంగా వీణవంక కంటే చల్లూరు పెద్ద గ్రామ పంచాయతీ. చల్లూరు లోనే వ్యాపార లావాదేవీలు ఎక్కువ, కరీంనగర్‌కు సమీపంలో ఉండటం ఇక్కడ ప్రజలకు కలిసొచ్చేది. కానీ వారి ఆశ నిరాశ చెందే సమయంలో ఉపఎన్నిక వచ్చింది. ఈటల రాజేందర్ బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి చేరడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈసమయంలో మంత్రులు మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కానీ ఉపఎన్నిక ముగిసి మూడేళ్లు గడిచినా ఇంత వరకు ఊసేలేదు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో మండల ప్రతిపాదనలు ఊపందుకుంటున్నాయి. చల్లూరు పరిధిలోని గ్రామాల వివరాలను రాష్ట్రస్థాయి అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలలోపు మండలంగా ఏర్పడుతుందనే చర్చ జోరుగా సాగుతోంది.

ప్రభుత్వానికి నివేదిక...

వీణవంక మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. చల్లూరు పరిధిలో మామిడాలపల్లి, ఘన్ముక్కుల, కోర్కల్, చల్లూరు, మామిడాలపల్లి, ఎల్బాక రెవెన్యూ గ్రామాలు ఉండగా వీటి పరిధిలో ఇప్పలపల్లి, గంగారం, బొంతుపల్లి, మల్లన్నపల్లి, కిష్టంపేట, దేశాయిపల్లి, నర్సింహులపల్లి గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటితో పాటు మానకొండూరు మండలం పచ్చూనూరు గ్రామాన్ని చల్లూరులో కలిపే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీణవంక మండలంలో రెడ్డిపల్లి, కొండపాక, శ్రీరాములపేట, హిమ్మత్‌నగర్, పోతిరెడ్డిపల్లి, బ్రహ్మణపల్లి, వీణవంక, రామక్రిష్ణాపూర్, లస్మక్కపల్లి, వల్భాపూర్, నర్సింగాపూర్, కనపర్తి, బేతిగల్ గ్రామాలు కలువనున్నాయి. గతంలోనే అధికారులు హద్దులు, విస్తీర్ణం, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు సమాచారం. వీణవంక కంటే చల్లూరు భౌగోళికంగా, వ్యాపార పరంగా పెద్దది. చల్లూరుకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఎక్కువగా వస్తుంటారు. బ్యాంకులు, ఇతర లావాదేవీలు ఎక్కువే. చల్లూరు పరిధిలోని ప్రజలు 25 కిలోమీటర్ల దూరంలోని కరీంనగర్‌కు నిత్యం వెళ్తుంటారు. దీంతో వ్యాపార కేంద్రంగా చల్లూరు అభివృద్ధి చెందనుంది. అయితే చల్లూరు పరిధిలోని కొందరు నాయకులు మండలం చేయొద్దని అడ్డుకుంటున్నట్లు తెలిసింది.

పోటీ ఎక్కువ ఉంటుందని...

ప్రాంతం నుంచే ఎక్కువమంది ప్రజాప్రతినిధులు వివిధ హోదాల్లో ఉన్నారు. దీంతో మండలంగా ఏర్పడితే పోటీ ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశంతో వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం చల్లూరును మండల కేంద్రంగా చేయాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మండల కేంద్రంగా చేయాలి



జిల్లాలో పునర్విభజనలోనే చల్లూరును మండలంగా చేయాలనే ప్రతిపాదన జరిగింది. మండల కేంద్రంగా ఏర్పడటానికి ఆర్థిక వనరులు చల్లూరులో ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు ఎక్కువగా చల్లూరుకు వస్తుంటారు. వీణవంక మండల పరిధిలోని ప్రజలు కూడా చల్లూరును మండలంగా చేయాలని కోరుతున్నారు. మొత్తం 26 గ్రామ పంచాయతీలు ఉండగా చల్లూరుకు 13, వీణవంకకు 13 గ్రామాలను కేటాయిస్తే బాగుంటుంది.

– గంగాడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న మిల్కూరి వాసుదేవరెడ్డి

జమ్మికుంట: ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్ట పోయిన రైతులు, ఇళ్లు కూలిన వారికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. జిల్లాలో భారీగా పంట నష్టం జరిగిందని రూ.30 వేల పరిహారం అందించాలన్నారు. ఇండ్లు కూలిపోయిన వారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. తెగిపోయిన చెరువుల మత్తడి, చెక్ డ్యామ్‌లను పునర్ నిర్మించాలన్నారు. రైతాంగానికి విత్తనాలు, ఎరువులు ఉచితంగా సరఫరా చేయాలని, సర్వేనంబర్ యూనిట్‌గా తీసుకొని పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జోన్ కార్యదర్శి అశోక్, రాము, దొండిగారి సతీష్, కిషోర్, శ్రీకాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



పొలాలను పరిశీలిస్తున్న సుగుణాకర్‌రావు

శంకరపట్నం: భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బీమా పథకం ప్రవేశపెట్టాలని బీజేపీ సీనియర్ నాయకుడు సుగణాకర్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని కల్వల ప్రాజెక్టుకు గండి పడటంతో పొలాల్లో ఇసుక మేటలు వేసింది. సోమవారం గండి, పొలాలను పరిశీలించారు. ప్రాజెక్టుపై ఆధారపడిన మత్స్యకారులు, రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రధాన మంత్రి ఫసల్‌బీమా నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలగడంతో రైతులు పరిహారం పొందే అవకాశం లేకుండాపోయిందని ఆరోపించారు. ప్రభుత్వం ఎకరానికి రూ.30వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వెంట పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగరాజు, మండల అధ్యక్షుడు అనిల్, మాజీ అధ్యక్షుడు చల్ల ఐలయ్య, జైపాల్, నరేందర్, తదితరులు ఉన్నారు.

ధ్వంసమైన బ్రిడ్జి, రోడ్లు పరిశీలన



వంతెనను పరిశీలిస్తున్న సుద్దాల దేవయ్య

రామడుగు: రామడుగు సమీపంలోని మోతె వాగుపైన ఉన్న పాతవంతెన కుంగడంతో సోమవారం మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పరిశీలించారు. నాలుగేళ్లుగా కొత్త బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోవడం ఎమ్మెల్యే అసమర్థతకు నిదర్శనమని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోతె సర్పంచ్ అంబటి నారాయణ, బీజేపీ నాయకులు జిన్నారం విద్యాసాగర్, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, పోచంపల్లి నరేష్, అంబటి నర్సింగరావు, ఎడెల్లి రాజిరెడ్డి, పూరెల్ల శ్రీకాంత్‌గౌడ్, రామ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వంతెన పనులు పూర్తి చేయాలి

వంతెన కుంగడంతో సోమవారం టీటీడీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగం అంజయ్య పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అమిరిశెట్టి సుధాకర్, నాయకులు కాంతయ్య, గట్టయ్య పలువురు పాల్గొన్నారు.



మట్టిపోయిస్తున్న ఎస్సై తోట తిరుపతి

మరమ్మతులు చేపట్టిన పోలీసులు

వంతెన కుంగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సోమవారం రామడుగు ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు రోడ్డు మరమ్మతులు చేసి రాకపోకలు పునరుద్ధరించారు. పోలీసులకు ప్రజలు అభినందనలు తెలిపారు.

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్–హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట, చింతలపల్లి–మెట్‌పల్లి గ్రామాల మధ్య ధ్వంసమైన రోడ్లను డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు బస్వయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కొంరయ్య,సంజీవరెడ్డి,తదితరులు ఉన్నారు.

మానకొండూర్ ఎస్సైగా శ్రీకాంత్

మానకొండూర్: మానకొండూర్ ఎస్సైగా శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై తిరుపతి కొహెడ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. సిరిసిల్ల టౌన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీకాంత్ బదిలీపై మానకొండూర్‌కు వచ్చారు.

అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా మహేశ్



మహేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

జమ్మికుంట: తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడిగా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన రత్నం మహేశ్‌ను ఎన్నుకున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ సోమవారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా గంగారపు రమేశ్, ప్రధాన కార్యదర్శిగా నవీన్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించినవారికి మహేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పాండు, జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, పోడేటి వేణు, సాంబయ్య, ఓదేలు, నరేశ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం కమిటీ

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ అధ్యక్షతన రజకుల సమస్యల సాధనపై సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం యువజన సమితి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి మండల కన్వీనర్‌గా బండి అజయ్‌కుమార్, కోకన్వీనర్లుగా గూడెపు మహేందర్, శ్రీనివాస్‌ను నియమించగా చల్లూరు గ్రామ యువజన సమితి అధ్యక్షుడిగా గూడెపు అనిల్, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్, పవన్, కార్యదర్శిగా రాకేశ్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా అనిల్, శ్రీదర్, సాయితేజ, మణికంఠ, రాజ్‌కుమార్, నరేందర్, కిరణ్, వినేశ్‌ను నియమించామని సంపత్ తెలిపారు.

కాంగ్రెస్‌తోనే రైతు సంక్షేమం

సైదాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రైతు సంక్షేమం సాధ్యమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్‌లో గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని , రైతులను నట్టేట ముంచిందన్నారు. కార్యక్రమంలో రాఘవులు, కొండాల్‌రెడ్డి, సుధాకర్, ఆదిరెడ్డి, నడిగడ్డ సారయ్య, రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

పాలిటీవ్ కేర్ టీం పర్యటన



వివరాలు సేకరిస్తున్న బృందం సభ్యులు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో పాలిటీవ్‌కేర్ విజిటింగ్ టీం సభ్యులు సోమవారం మండలంలో పర్యటించారు. క్యాన్సర్, పక్షవాతంతో బాధపడుతన్న వారితో మాట్లాడి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ఆశా కార్యకర్తలు పీహెచ్‌సీకి సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో ఇలాంటి వారి కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇళ్లలో ఇబ్బందులుంటే ఆస్పత్రిలో చేరి ఉచిత సదుపాయాలు పొందవచ్చని పేర్కొన్నారు. బృందం వెంట సిబ్బంది అంజలి, రజిత, అనిత, రజిత తదితరులున్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

మానకొండూర్: మండలంలోని కొండపల్కల, ముంజంపల్లి గ్రామాల్లో మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

మానకొండూర్: మండలంలోని కొండపల్కల గ్రామంలో సోమవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు ఈవీఎంలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికల్లో ఈవీఎంల పనితీరు, ఓటు ఏ విధంగా వేయాలో ప్రజలకు వివరించారు.

ఎస్సైకి సన్మానం

రామడుగు: రామడుగు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై తోట తిరుపతిని సోమవారం గల్ఫ్ జేఏసీ, రైసింగ్ సన్ యువజన సంఘాల సభ్యులు, టీటీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో గల్ఫ్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రమేష్, జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెల ఆశోక్, జట్టుపల్లి అనిల్, మండల టీటీడీపీ అధ్యక్షులు అమిరిశెట్టి సుధాకర్, అనుపురం వెంకటేష్, కోరె గట్టయ్య, కాంతయ్య, మనోజ్‌కుమార్, మునీందర్ పలువురు పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై ఫిర్యాదు

శంకరపట్నం: శంకరపట్నం తహసీల్దార్ శ్రీనివాస్‌రావుపై లింగాపూర్ గ్రామానికి చెందిన కోదూరి సమ్మయ్య సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో సర్వే నంబర్ 429లో పోతిరెడ్డిపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు 12 ఎకరాల ప్రభుత్వం భూమిని ఆక్రమంచి సాగు చేసుకుంటున్నారని, భూమని దళితులకు కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్తే దళితుడినని అవమానించారని విన్నవించాడు. తహసీల్దార్‌పై విచారణ జరపాలని కోరాడు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



రామడుగులో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

రామడుగు: గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కలిగేటి కవిత అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పశువైద్య శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ పంజాల ప్రమీల, మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌గౌడ్, వీఎల్‌వో గిరిధర్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో దాదాపు 500 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశామని వైద్యాధికారి తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



వెలిచాలలో మాట్లాడుతున్న డీపీఎం శ్రీనివాస్

రామడుగు: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అప్పుడే వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉంటుందని డీఆర్‌డీఏ డీపీఎం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని వెలిచాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ సర్వేక్షణ 2023పై స్వశక్తి సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వీర్ల సరోజనప్రభాకర్‌రావు, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, ఏపీఎం ప్రభాకర్, ఎస్‌బీఎం సభ్యులు కిషన్‌స్వామి, రమేష్, వేణుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

మానకొండూర్: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీపీఎం శ్రీనివాస్ అన్నారు. మానకొండూర్‌లో గ్రామైఖ్య సంఘాల సభ్యులతో మహాసభ నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుటుంబాలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, రూ.కోట్లు మహిళలకు వివిధ రకాలుగా అప్పుల రూపంలో ఇస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే 2022–23 సంవత్సర ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. అనంతరం నూతన పాలకవర్గాన్నీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు నిరంజన్, సంతోష్, సీసీలు, గ్రామైఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న మురళి

మానకొండూర్: మండలంలోని నిజాయితీగూడెం గ్రామానికి చెందిన ఊరడి కొమురయ్యకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును సర్పంచ్ బోళ్ల మురళి సోమవారం అందజేశారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ద్వారా చెక్కు మంజూరైంది. కార్యక్రమంలో కుంభం మొగిలి, గడ్డి సంపత్, శంకర్ పాల్గొన్నారు.

కులవివక్ష చూపిస్తే చట్టపరమైన చర్యలు

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామం అంబేడ్కర్ సంఘం భవనంలో రెవెన్యూ అధికారులు సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆర్ఐ జయలక్ష్మీ మాట్లాడారు. గ్రామంలోని ప్రజలు కలిసిమెలిసి జీవించాలని సూచించారు. కులవివక్ష చూపిస్తే చట్టపరమైన చర్యలుంటాయని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి తార, అంబేడ్కర్ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిదులు హాజరై పౌరహక్కులపై మాట్లాడారు. ఎంపీపీ రవీందర్, తహసీల్దార్ రజిత, ఎంపీడీవో స్వరూప, ఎస్ఐ ఉపేంద్రచారి, సర్పంచ్ సౌజన్య, ఎంపీటీసీ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని బూజునూరు గ్రామంలో రెవెన్యూశాఖ సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. మూఢనమ్మకాలు నమ్మొద్దని, కులం పేరుతో దూషించొద్దని, అందరూ కలిసి ఉండాలని, మానవహక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేతలేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట: మాట్లాడుతున్న రవీందర్‌రావు

రామడుగు: మండలంలోని కోరటపల్లి గ్రామంలో అధికారులు సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవిత, సర్పంచ్ మన్నె దర్శన్‌రావు, ఆర్ఐ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి: గుమ్లాపూర్‌లో..